10-8-2005

**ఆర్‌బిఐ/2005-06/107**

**డిసిఎమ్ (ప్లానింగ్) నెం.జి. 7/10.01.100/2005-06**

ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రయివేట్ రంగ బ్యాంకులు

మరియు విదేశీ బ్యాంకుల

ఛైర్మన్/ఎమ్‌డి/సిఎమ్‌డి/సిఇఓలకు

ఆర్యా/అమ్మా

**అదనపు/కొత్త భద్రతాంశాలతో భారతీయ బ్యాంకు నోట్లు**

7-5-2005 నాటి మా పత్రాన్ని (ఆర్‌బిఐ 2004-05/458ః డిసిఎమ్ (ప్లానింగ్) నెం. జి. 40/10.01.00/2004-05) గమనించండి. అందులో భారతీయ బ్యాంకు నోట్లలో చేర్చబోయే అదనపు/కొత్త భద్రతాంశాల వివరాలున్నాయి. 25.5.2005న ముంబయిలో బ్యాంకుల ప్రధాన నిర్వాహక అధికారుల, యాజమాన్య సంచాలకుల, అధ్యక్షుల సమావేశంలో చర్చల సారాంశాన్ని కూడా గమనించండి.

2. రూ. 50, రూ. 100 బ్యాంకు నోట్లను అదనపు/కొత్త భద్రతాంశాలతో అగస్టు 2005లో జారీ చేస్తున్నాం. దీనితరవాత ఇదే పద్ధతిన రూ. 500, రూ.1000 రూపాయల నోట్లను కూడా సెప్టెంబర్ 2005 లో జారీచేస్తారు. రూ. 10, రూ. 20 లకు ఈ కొత్త/అదనపు అంశాలను 2006లో జోడించి జారీ చేస్తారు.

3. రూ. 50, రూ. 100 బ్యాంకు నోట్ల అదనపు /కొత్త భద్రతాంశాల సమాచారమున్న పత్రికా ప్రకటన ప్రతిని జతచేస్తున్నాం. సరయిన చర్య తీసుకోండి. ఈ వివరాలను మా వెబ్‌సైట్‌లో కూడా ఉంచాం. (www.rbi.org.in). ప్రజల, మీ ఉద్యోగుల ప్రయోజనార్థం ఈ సమాచారానికి తగినంత ప్రచారం కల్పించండి. మీ శాఖల దగ్గర వివరాలను ప్రదర్శించండి.

4. అందినట్లుగా తెలపండి.

మీ విధేయుడు

**(యు.ఎస్.పాలివాల్)**

చీఫ్ జనరల్ మేనేజర్